బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

మధిరలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

మధిర, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మధిర ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, జిల్లా నాయకుడు మొండితోక జయాకర్ కోరారు. బుధవారం మహదేవపురం గ్రామంలో ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో 18 నెలలకే ప్రజలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రతిపక్ష పార్టీ నాయకుడి పైనే విమర్శలు చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గట్టాలంటే ప్రజలు మరింత చైతన్యవంతులు కావాలన్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభకు భారీగా తరలి రావాలని కోరారు. ఈ సభ ద్వారా కేసీఆర్ ప్రజలకు దిశానిర్దేశాలను తెలియజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతుల వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్, సీనియర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావు, యూత్ నాయకులు అబ్బూరి రామన్, 11వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు గద్దల స్వామి, బీఆర్ఎస్ మహదేవపురం గ్రామ సంఘం నాయకులు నాగరాజు, రాంబాబు పాల్గొన్నారు.

సభపై మాజీ ఎమ్మెల్యే సమీక్ష

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం సత్తుపల్లి పట్టణంలోని సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో మండలంలోని వాహనాల ఇన్‌చార్జిలతో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. వాహనంలో వచ్చేటప్పుడు కార్యకర్తల సౌకర్యాలకు సంబంధించి, 27వ తేదీ ఉదయం గ్రామాలు, వార్డులో పార్టీ దిమ్మెల వద్ద ఎగరవేయు పార్టీ జెండా విష్కరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కూసంపూడి మహేష్, మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, శంకర్‌రావు, అంకంరాజు, నరుకుళ్ల శ్రీనివాసరావు, అద్దంకి అనిల్, వేణు పాల్గొన్నారు.

వనజీవి కుటుంబానికి సరుకులు అందజేత

ఖమ్మంరూరల్ : వనజీవి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆర్థికసాయం అందజేస్తున్న బెల్లం వేణుగోపాల్

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 23 : ఇటీవల మృతిచెందిన పద్మశ్రీ వనజీవి రామయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అండగా నిలిచారు. గురువారం వనజీవి సంతాపసభ రెడ్డిపల్లిలో జరుగనున్నది. ఈ మేరకు అవసరమయ్యే అన్నిరకాల నిత్యావసర సరుకులను బుధవారం ఆ కుటుంబానికి అందజేశారు. ఆ సరుకులను పార్టీ పల్లెగూడెం గ్రామశాఖ బాధ్యుడు వనజీవి సతీమణి జానకమ్మకు అందజేశారు.

నామా ఆర్థికసాయం..

వనజీవి రామయ్య కుటుంబానికి మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఆర్థికసాయం అందించారు. బుధవారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ వనజీవి ఇంటికి నాయకులతో కలిసి వెళ్లి ఆ ఆర్థికసాయాన్ని వనజీవి సతీమణి జానకమ్మకు అందజేశారు. నాయకులు పేరం వెంకటేశ్వర్లు, కృష్ణ, సత్యనారాయణ, రవికుమార్, తరుణ్, ఉదయ్, వెంకటేష్, ఎల్లయ్య, బాబు, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

'భూ భారతి'పై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు

కూసుమంచి(నేలకొండపల్లి), ఏప్రిల్ 23 : భూముల భద్రత, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని నూతనంగా ప్రవేశపెట్టిందని, ప్రతిఒక్కరూ చట్టంపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ నుంచి జరుగుతున్న గ్రామసభలు వాటిల్లో వచ్చిన దరఖాస్తులు, గ్రామసభలు జరిగిన తీరు ప్రజల నుంచి వచ్చిన ప్రధాన సమస్యలు, దఖాస్తుల గ్రేడింగ్, ఏ సమస్యపై ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి అనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు. పాలేరు నియోజకవర్గం నోడల్ అధికారి ఎం రాజేశ్వరి, ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భూ భారతితో జవాబుదారీతనం

కూసుమంచి(నేలకొండపల్లి), ఏప్రిల్ 23 : భూ భారతి చట్టంతో జవాబుదారీతనం పెరుగుతుందని, రైతుల సమస్యలు పరిష్కారవుతాయని పాలేరు నోడల్ ఫీసర్ రాజేశ్వరి అన్నారు. నేలకొండపల్లి మండలం బుద్దారం, గువ్వలగూడెంల్లో బుధవారం జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి వాటి పరిష్కారం చేస్తామన్నారు. భూ భారతి చట్టంలో ఉన్న విషయాలను ప్రజలకు వివరించారు.

ఆన్‌లైన్‌లో కలిగే సమస్యలకు పరిష్కారం..

ఎర్రుపాలెం, ఏప్రిల్ 23 : మండల పరిధిలోని జమలాపురం వాసి రెడ్డి కల్యాణ మండపంలో రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కొత్త చట్టంలో రైతులకు భూ సమస్యలపై ఆన్‌లైన్‌లో కలిగే సమస్యలపై పరిష్కారాలు, చట్టం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను సమగ్రంగా వివరించారు. సదస్సులో డీఆర్‌వో ఎ.పద్మశ్రీ, డీపీవో ఆశాలత, ఏడీఏ విజయచంద్ర, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, తహసీల్దార్ ఎం.ఉషాశారద, ఎంపీడీవో సురేందర్, ఏవో సాయిశివ, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దివ్వెల వీరయ్య, ఆర్ఐలు రవి, రాజశేఖర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉగ్రదాడులను ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీలు

కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న చాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు

ఖమ్మంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం శ్రేణులు

జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు మంగళవారం జరిపిన దాడిని ఖమ్మం జిలా ప్రజలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో బుధవారం సాయంత్రం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మం నగరంలో టీజీఈజేఏసీ నాయకులు, వర్తక సంఘం బాధ్యులు కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు. ఈ దాడిలో దోషులను కఠినంగా శిక్షించాలంటూ టీఎస్‌యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఉగ్రవాద సంస్థలను నిలువరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. భారతకు వచ్చిన పర్యాటకులకు కూడా కేంద్ర ప్రభుత్వం రక్షణ ఇవ్వలేకపోయిందంటూ విమర్శించారు.

– నమస్తే నెట్‌వర్క్. ఏప్రిల్ 23

'రెజోనెన్స్ శ్రీనగర్'లో గ్రాడ్యుయేషన్ డే

విద్యార్థులతో రెజోనెన్స్ స్కూల్ డైరెక్టర్, విద్యుత్ శాఖ ఎస్ఈ

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 23: ఖమ్మంలోని రెజోనెన్స్‌శ్రీనగర్ పాఠశాలలో బుధవారం రెజోకేజీ వర్సిటీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కేజీ విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని కలిగిస్తోందని అన్నారు. విద్యార్థులకు మరువలేని జ్ఞాపకంగా అందిస్తూ వారికి ప్రోత్సాహాన్ని కలిగిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 23 : స్థానిక మదర్‌థెరిస్సా ఫార్మసీ కళాశాలలో బుధవారం మెడ్‌ప్లస్ సీనియర్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ మొహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేమెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి తెలిపారు. 38 మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ చల్లా శ్రీనివాసరెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్లా శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కుమార్‌రాజా, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ దాసరి ప్రవీణ్‌కుమార్, క్లాస్ ఇన్‌చార్జి గంటా మానస పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ పోయినవి

ఉమ్మనేని గోపాల్ S/o. ముత్తయ్య, R/o. H.No.1-9-35/4/13/4, బొక్కలగడ్డ, ఖమ్మం అర్బన్ మం॥, ఖమ్మం జిల్లా అను నాకు చెందిన ORIGINAL REGISTERED DOCUMENT (NO.6163/2018, BOOK NO.1, DATE:01.06.2018) అకాల వరద (మున్నేరు ఫ్లడ్) విపత్తు వలన నా ఇల్లు నీటిలో మునిగి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ పోయినది.

Cell :955021808, 630810276

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత

'మా ఇంటి మణిదీపం' కార్యక్రమంలో కలెక్టర్ మండలాల్లో తల్లిదండ్రులకు అధికారుల సన్మానం

కూసుమంచిలో..

ప్రేమానురాగాలకు ప్రతిరూపమైన అమ్మాయి పుడితేనే ఆ ఇంటికి పరిపూర్ణత వస్తుందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పేర్కొన్నారు. తల్లిదండ్రులెవ్వరూ ఆడపిల్లలను భారంగా భావించకూడదని, వరంగా భావించాలని సూచించారు. సమాజంలో ఆడపిల్లల ఆవశ్యతకను తెలియజేసేందుకు, వారు ఉన్నతంగా రాణించేలా అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించి 'బేటీ బచావో – బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా 'మా ఇంటి మణిదీపం' పేరిట ప్రత్యేక కార్యక్రమానికి ఖమ్మంలో జిల్లాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లడం, వారికి అభినందనలు తెలిపి సన్మానించడం, వారింట్లో పండుగ జరిపి స్వీట్ బాక్స్ అందించడం వంటి కార్యాక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మధిర మండలం దెందుకూరులో షేక్ సుహానా – షమీర్ దంపతుల ఇంటికి కలెక్టర్ బుధవారం వెళ్లారు. ఆ దంపతులకు ఇటీవల రెండో ఆడపిల్ల జన్మించిన విషయాన్ని తెలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. సర్టిఫికెట్, స్వీట్‌బాక్స్, ఫ్రూట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగాల్లో ఆడపిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. అలాగే.. ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, పెనుబల్లి, కొణిజర్ల, బోనకల్లు, ఖమ్మం అర్బన్, వైరా మండలాల్లో కూడా ఆడపిల్లలకు జన్మినిచ్చిన తల్లిదండ్రులను ఆయా మండలాల అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా ఇళ్లలో వేడుకలు నిర్వహించి తల్లిదండ్రులకు స్వీట్ బాక్సులు, పండ్లు, సర్టిఫికెట్ అందించారు. చిన్నారులను ఎత్తుకొని లాలించారు.

– నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 23

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గ్రామాల్లో గులాబీ గుబాళింపు

పెనుబల్లి, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ పార్టీ ఈ నెల 27వ తేదీన తలపెట్టిన చలో వరంగల్ సభతో గ్రామాల్లో గులాబీ కళ ఉట్టిపడుతున్నది. పండుగ వాతావరణం కనిపిస్తున్నది. పెనుబల్లి మండల పరిధిలోని లంకాసాగర్‌లో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దిమ్మెను రంగులతో అలంకరించగా జై బీఆర్ఎస్.. జై కేసీఆర్ అంటూ నినాదాలతో ఆ దిమ్మెను అలంకరించారు. వీఎం బంజర రింగ్‌సెంటర్‌లో యూత్ నాయకులు ఎస్‌కే గౌస్, మరకాల చంటి రింగ్ చుట్టూ సుందరంగా వాల్ పోస్టర్లు అంటించారు. కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్ పర్యవేక్షించారు.

పాఠశాలకు ల్యాప్‌టాప్ వితరణ

పెనుబల్లి, ఏప్రిల్ 23 : కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు మధిర మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు రూ.70 వేలు విలువ ల్యాప్‌టాప్‌ను బుధవారం వితరణగా అందజేశారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ లాప్‌టాప్‌ను పాఠశాల హెచ్‌ఎంకు అందజేశారు. హెచ్‌ఎం కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ రత్తమ్మ, మాజీ ఎంపీటీసీ చిట్టిబాబు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాక్‌టెస్ట్ నిర్వహణ

కొణిజర్ల, ఏప్రిల్ 23 : తెలంగాణ మైనార్టీ గురుకులాల రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ కే.వెంకటరామయ్య నాయకత్వంలో మాక్ ఈప్సెట్ ఎగ్జామినేషన్(సీబీటీ)ను నిర్వహించేందుకు మండలంలోని అమ్మపాలెం విజయ ఇంజినీరింగ్ కళాశాల సౌజన్యంతో టీజీఎంఆర్‌జేసీ కళాశాల విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించారు. మాక్ పరీక్ష విద్యార్థులు తమ విద్యా ప్రమాణాలను పెంచడంలో నిరంతరం మద్దతు, కృషి చేసిన ఆర్ఎల్‌సీ కే.వెంకటరామయ్యకు ప్రిన్సిపాల్ ఎల్.జితేష్‌షాహిల్, సీ.హెచ్.అఖిల కృతజ్ఞతలు తెలిపారు.

చెన్నూరులో బడిబాట ర్యాలీ

సత్తుపల్లి, ఏప్రిల్ 23 : కల్లూరు మండల పరిధిలోని చెన్నూరులో ముందస్తు బడిబాట ర్యాలీని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం దంతాల సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ప్లకార్డులు, మైక్ ద్వారా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. ఏఏపీసీ చైర్మన్ జీ.సునీత, ఉపాధ్యాయులు జీ.సీతారాం, ఎస్.రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

వైరాటౌన్, ఏప్రిల్ 23 : ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీనజ్యోతి తెలిపారు. బుధవారం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పాసైన విద్యార్థులకు ప్రిన్సిపాల్, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది అభినందన సమావేశం నిర్వహించారు. కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐడీ కార్డులు అందజేత

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 23 : సత్తుపల్లి ట్రాలీ ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం బుధవారం సత్తుపల్లి పట్టణంలోని శ్రీమెట్ట ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. సత్తుపల్లి రవాణాశాఖ అధికారి(ఎంవీఐ) జొన్నలగడ్డ నాగశ్రీనివాసరావు హాజరై యూనియన్ అధ్యక్షుడు నందునాయక్ ఆధ్వర్యంలో సభ్యులకు గుర్తింపుకార్డులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పీ.ఖలీల్, ట్రెజరీ గోనె శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మల్లేష్, జాయింట్ సెక్రటరీలు లాలుఅహమ్మద్, లక్ష్మణ్, శివ, పుల్లారావు, ఉమా, బీ.శ్రీను, టీ.నాగేశ్వరరావు, చెన్నారెడ్డి కేశవరెడ్డి, కాలేషా, వీరయ్య, రామకృష్ణ, రాఘవ పాల్గొన్నారు.

జీఎంకు ఉద్యోగుల కృతజ్ఞతలు

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 23 : కొత్తగూడెం నుంచి డిప్యూటేషన్‌పై సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ, జేవీఆర్ సీహెచ్‌పీలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకున్న జనరల్ మేనేజర్ శాలెం రాజుకు బుధవారం ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటేషన్ ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇప్పించేందుకు సహకరించిన కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్‌కు సత్తుపల్లి ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు భూభారతి సదస్సు

బోనకల్లు, ఏప్రిల్ 23 : భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును గురువారం బోనకల్లు మండల కేంద్రంలోని ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అని శెట్టి పున్నంచందర్ తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు రైతులు హాజరై సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఆర్డీవో, అధికారులు హాజరవుతారని తెలిపారు.

అనాథ, వృద్ధాశ్రమాలను సందర్శించిన శ్రీచైతన్య విద్యార్థులు

ఖమ్మంరూరల్, ఏప్రిల్ 23 : మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు బుధవారం ఖమ్మం నగరంలోని పలు అనాథ, వృద్ధాశ్రమాలను సందర్శించారు. ఈ నెల 24వ తేదీన కళాశాలలో జరిగే శ్రీచైతన్య మహోత్సవ్–2025లో సామాజిక సేవ అనే అంశంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ తెలిపారు. ఖమ్మంలోని ఈశ్వర ప్రశాంతి సదన్, జీవన్ సంధ్యా వృద్ధాశ్రమం, భవ్యశ్రీ, మెఫీ, మదర్‌థెరిస్సా ఆశ్రమాలను సందర్శించి సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. డైరెక్టర్ సాయి గీతిక, డీన్ సుదర్శన్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 23 : మైనార్టీల హక్కుల సాధన జరగాలంటే గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే సాధ్యమని కవి, రచయిత ప్రసేన్, సాధిక్ అలీ, పలువురు వైద్యులు ఇతర అధికారులు అభిప్రాయపడ్డారు. బుధవారం మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్‌రోడ్డులో సదస్సు జరిగింది. కార్యక్రమానికి హాజరైన ప్రసేన్, ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, కేవీ కృష్ణారావు, రూరల్ సీఐ ముష్కారాజ్ ముస్లిం మైనార్టీ సోదరులను ఉద్దేశించి మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం, ఖమ్మంరూరల్, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ డే

కొణిజర్ల, ఏప్రిల్ 23 : స్థానిక గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం వరల్డ్ ఇంగ్లిష్ డే, వరల్డ్ కాపీరైటింగ్ డే, వరల్డ్ బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐక్యూఏసీ, ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ కే.పీ.ఐశ్వర్య, ఎ.శిరీష సమన్వయంతో నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎ.రజిత, వైస్ ప్రిన్సిపాల్ ఎం.నవ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కే.ఐశ్వర్యరాణి, సీజీసీ కోఆర్డినేటర్ కే.రజని, ఎక్స్‌బ్రాంచ్ కోఆర్డినేటర్ బీ.రాజేశ్వరి పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

కొణిజర్ల, ఏప్రిల్ 23 : మండల పరిధిలోని ఉప్పలచెలక గ్రామానికి చెందిన గుగులోతు దేవ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పోట్ల శ్రీనివాసరావు బుధవారం రూ.8 వేలు ఆర్థికసాయం అందించారు. దావా విజయ్‌కుమార్, సోందు, మాన్‌సింగ్, చందు, రవీందర్, బిగ్న పాల్గొన్నారు.

పంచాయతీ భవనం ప్రారంభం

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23 : మండలంలోని ఏలువారిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని బుధవారం రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. హస్నాబాద్‌లో రూ.1.30 కోట్ల లక్షల వ్యయంతో నిర్మించనున్న సైడు కాల్వ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముమ్వా విజయ్‌బాబు, శివరామకృష్ణ, నరేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 23 : పెద్దగోపవరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు బుధవారం దాడి చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.15,100 నగదు, నాలుగు మోటార్‌సైకిళ్లు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

'చదువుతోపాటు కళలపైనా ఆసక్తి పెంచుకోవాలి'

ఖమ్మం, ఏప్రిల్ 23 : బాలబాలికలు చదువుతోపాటు కళలపై కూడా ఆసక్తిని పెంచుకోవాలని కళాపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగబత్తిరి రవి కోరారు భాషా సాంస్కృతిక శాఖ, యూనిక్ థియేటర్ సంయుక్త నిర్వహణలో 45 రోజులపాటు నిర్వహించే ఉచిత థియేటర్ యాక్టింగ్ వర్క్‌షాపును ఖమ్మం అంబేద్కర్ భవనంలో బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఖమ్మంలో నెలకొల్పిన ఈ యాక్టింగ్ కోర్సును బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నటన కౌశల్యం ద్వారా మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. వివరాలకు 8179646972 నంబరును సంప్రదించాలని కోరారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి

ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలి

రేవంత్ సర్కారుపై ఉద్యోగ సంఘాల సమరం

రేపు ఖమ్మంలో ర్యాలీ, సదస్సు: టీజీఈజేఏసీ

సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీజీవోస్, టీఎన్‌జీవోస్ మహిళా నాయకులు

ఖమ్మం, ఏప్రిల్ 23 : ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీజీవోస్, టీఎన్‌జీవోస్ మహిళా విభాగం నాయకులు డిమాండ్ చేశారు. పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఖమ్మంలో బైక్ ర్యాలీని, ఉద్యోగుల సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఖమ్మంలోని టీఎన్‌జీవోస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో టీజీవోస్ నేత పీ.సుధారాణి, టీఎన్‌జీవోస్ నేతలు ఎస్.లలితకుమారి, ఎస్.రాధికారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రభుత్వ ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ద్రవ్యోల్బణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కరువు భత్యం (డీఏ) సకాలంలో మంజూరు కాకపోవడం, నిత్యావసర సర